GVMC E-Newsletter



GVMC *e-Newsletter*

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
GVMC
City of Destiny

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation - March 2018*

## ఏప్రిల్ 30 లోగా ఆస్తిపన్ను చెల్లించండి - 5 శాతం రాయితీ పొందండి

**- కమిషనర్ హరినారాయణన్**

నగరపాలక సంస్థ చట్టము ననుసరించి 2018-19 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తిపన్ను (ఒకటి-రెండు అర్థ సంవత్సరమునకు సంబంధించిన ఆస్తిపన్ను (ఒకటి-రెండు అర్థ సంవత్సరములకు) పన్ను ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లించి 5 శాతం రాయితీ పొందవచ్చునని కమిషనర్ హరినరాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డిమాండ్ నోటీసు - బిల్లు లేకుండా సంవత్సరం మొత్తానికి గల ఆస్తిపన్ను చెల్లించి రాయితీ పొందవచ్చునని తెలిపారు.

గత ఆర్థిక సంవత్సరాలకు చెందిన ఆస్తిపన్ను బకాయిలకు 5శాతం రాయితీ వర్తించదని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## మార్చి 31 లోగా పన్నులు చెల్లించండి - అపరాధరుసుం నుండి వెసులుబాటు పొందండి

- డిసిఆర్ సోమన్నారాయణ

మార్చి 31 వ తేదిలోగా ఇంటిపన్ను, నీటిచార్జీలు వెంటనే చెల్లించి చట్టపరమైన చర్యలు, మరియు అపరాధ రుసుముల నుంచి వెసులబాటు పొంది నగరాభివృద్ధికి తోడ్పడవలసినదిగా డిసిఆర్ సోమన్నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం అన్ని జోనల్ కార్యాలయాల యందుగల సౌకర్యం కేంద్రాలు మీ సేవా కేంద్రాలు **శనివారం తేది.31.03.2018 ఉదయం 8.00 గంటల నుండి అర్ధరాత్రి 12.00 గంటల వరకుతెరువబడి పన్ను వసూళ్ళు చేపట్టబడును.** కావున ప్రజలు సదరు విషయాన్ని గమనించి మహా విశాఖ నగర పాలక సంస్థ పురోగతికి తోడ్పడవలసినదిగా కోరడమైనది.

## కాలువలు, రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

- కమిషనర్ హరినారాయణన్

- ఐదవ జోన్ 64వ వార్డులో పర్యటన
- హైస్కూల్ రోడ్ పరిశీలన
- డ్రెయిన్ క్లియరెన్స్, రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించండి
- మురుగు ప్రవహించేలా కాలువలు నిర్వహించండి
- వేకంట్ ల్యాండ్‌లను పరిశుభ్రం చేయండి
- త్రాగునీటి నాణ్యత పరిశీలన
- ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తే జరిమానా
- శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు మెమో జారీ

ఐదవ జోన్ 64వ వార్డు లోని హైఐస్కూల్ రోడ్, క్రిష్ణానగర్‌లలోని కాలువలు, రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని బుధవారం ఇ.ఇ నాగేశ్వరరావును జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 64వ వార్డులో పర్యటించి మురుగు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట మేన్ హోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లను అక్రమించిన హోటల్స్, స్టాల్స్‌ను తొలగించాలని ఏ.సి.పి శ్రీదేవిని ఆదేశించారు. అదేవిధంగా వేకంట్ ల్యాండ్‌లను పరిశుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడలిలో త్రాగునీటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాలువలు పరిశుభ్రం, రహదారి స్వీపింగ్‌లో నిర్లక్ష్యం వహించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావుకు మెమో జారీ చేయాలని పేర్కొన్నారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్ జయరాం, ఇ.ఇ నాగేశ్వరరావు, వాటర్ వర్క్స్ ఇ.ఇ రాజారావు, ఏసిపి శ్రీదేవి, యస్.ఐ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## **జివియంసి విభాగాధిపతులు అకౌంట్స్ మరియు ఆడిట్‌లో తప్పులు దొర్లకుండా వ్యవహరించండి**

- కమిషనర్ హరినారాయణన్

- జివియంసి విభాగాధిపతులు, జోనల్ కమిషనర్లు అకౌంట్స్ అండ్ ఆడిట్‌లో తప్పులు దొర్లకుండా వ్యవహరించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అకౌంట్స్ నిర్వహణ, ఆడిట్ అబ్జక్షన్లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలను పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు. ఆడిట్ మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నట్లు వివరించారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్ని అకౌంట్స్ రీకన్సైల్ అయ్యేలా చూడాలని తేడా వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవల్సి వస్తుందని స్పష్టం చేశారు.

కార్యక్రమానికి అదనపు కమిషనర్ (ఫైనాన్స్) యస్.యస్ వర్మ స్వాగతం పలికారు. అనంతరం లోకల్‌ఫండ్ ఆడిట్ ఉపసంచాలకులు హరిప్రసాద్ అకౌంట్స్, ఆడిట్ లక్ష్యాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ గావించారు. సమావేశానికి చీఫ్ ఇంజనీరు ఎన్.దుర్గాప్రసాద్, సిసిపి విద్యుల్లత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) సకలారెడ్డి, యుసిడి పిడి డి.శ్రీనివాసన్ అందరు హెచ్.ఓ.డి లు సూపరింటెండెంట్స్, అకౌంట్స్, ఆడిట్ అధికారులు హాజరైనారు.

## అపార్ట్‌మెంట్ వాసులు తడి-పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి

- కమిషనర్ హరినారాయణన్

- 13, 15 వార్డులలో క్షేత్ర పర్యటన
- అపార్ట్‌మెంట్లలో తడి-పొడి చెత్త సేకరణ పరిశీలన
- చెత్త బుట్టలు విడిగా లేకపోవడం, అందజేయక పోవడం పట్ల అసంతృప్తి
- రోడ్ మార్జిన్లను సక్రమంగా నిర్వహించండి
- అన్ని అపార్ట్‌మెంట్లు తడి-పొడి చెత్త బుట్టలను సమకూర్చుకోవాలి
- పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి
- తడి-పొడి చెత్త విభజించకపోతే సేకరించవద్దు

:- అందరు అపార్ట్‌మెంట్ వాసులుయ తడి-పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటన సందర్భంగా బుధవారం 13 వవార్డు, 15వ వార్డులను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లోని వెంకటసాయి దుర్గ రెసిడెన్సీ, సాయి ఈశ్వర్ హెూమ్స్, మౌర్య అనెక్స్, లక్ష్మీస్ ప్రైడ్ అపార్ట్‌మెంటులను సందర్శించి తడి-పొడి చెత్త వేరుచేసి ఇస్తున్నది లేనిది పరిశీలించారు. తడి-పొడి చెత్తకు వేరువేరుగా బుట్టలు ఉన్నప్పటికి వేరు చేసి ఇవ్వక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వేరుచేసి ఇవ్వకపోతే చెత్తను తొలగించవద్దని పారిశుధ్య కార్మికులకు ఆదేశించారు. నిర్లక్ష్యంవహించిన అపార్ట్‌మెంట్‌వాసులకు జరిమాన విధించాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జివియంసి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగస్వాములై స్వచ్ఛతకు దోహదపడాలని పిలుపునిచ్చారు. రోడ్ మార్జిన్లను సక్రమంగా నిర్వహించాలని అన్ని అపార్ట్‌మెంట్ల వాసులు తడి-పొడి చెత్త బుట్టలను సమకూర్చుకోనేలా వారిని చైతన్యవంతం చేయాలని ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసిని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రతే ఆరోగ్యమని పేర్కొన్నారు. దేశంలోనే ఉత్తమ స్థానం పొందడంలో విశాఖ నగరవాసులు భాగస్వాములవుతున్నారని, రాజేంద్రనగర్ వాసులు అందుకు భిన్నంగా వ్యవహరించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తడి-పొడి చెత్తను విభజించి ఇవ్వకపోతే చెత్తను సేకరించవద్దని, అవసరమైతే వారిని చైతన్యవంతం చేయడంతో బాటు జరిమాన విధించాలని ఆదేశించారు. అనంతరం రానా ప్లాజా, యస్.యస్.వి నివాస్- లేడీస్ హాస్టల్, రామాటాకీస్ రోడ్ లను సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రజామరుగుదొడ్డిని సందర్శించి రేట్ మై టాయిలెట్ ట్యాబ్ ను పరిశీలించారు. కేర్ టేకర్ ఛార్జింగ్ ఎక్కువ సేపు ఉండడం లేనందున ఇబ్బంది ఎదురవుతున్నట్లు వెల్లడించగా, పనిచేయని ట్యాబ్‌లను తిరిగి వాపసు ఇచ్చి వాటి స్థానంలో స్టాండర్డ్ ట్యాబ్ లను తీసుకోవాలని సూచించారు.

# ఆడిట్ అబ్జెక్షన్ లేకుండా శ్రద్ధ వహించండి

**- లోకల్ ఫండ్ ఆడిట్ ఉప సంచాలకులు హరిప్రసాద్**

- ♦ పారదర్శకతతో విధులు నిర్వర్తించాలి
- ♦ ఇ–ఆఫీస్ ద్వారా ఆడిట్ పేరాలు నిర్వహించండి

జివిఎంసి సంస్థలో ఆడిట్ అబ్జెక్షన్ లేకుండా శ్రద్ధ వహించాలని లోకల్ ఫండ్ **ఆడిట్ ఉప సంచాలకులు హరిప్రసాద్** పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం అధికారులు, జోనల్ కమిషనర్లు, అకౌంట్స్ అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరింత పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఇ–ఆఫీస్ ద్వారా ఆడిట్ పేరాలను నిర్వహించాలని, అవసరమైన చోట హార్డ్ కాపీలను ఉంచుకోవాలని కోరారు. ఆడిట్ అభ్యంతరాలను వీలైనంత వరకు తగ్గించుకోవాలని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ జనరల్ జి.వి.వి.ఎస్.మూర్తి, ఎస్.ఎస్.వర్మ, ఎఫ్.ఎ.& ఎ.ఓ సిహెచ్. ప్రసాదరావు, జోనల్ కమిషనర్లు, ఆడిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళాసాధికారత, భాగస్వామ్యంతోనే మరింత స్వచ్ఛత సాధ్యం

- కమిషనర్ హరినారాయణన్

- మహిళా సాధికారతతోనే దేశం, నగరాన్ని మరింత పరిశుభ్రతకు దోహదం
- మార్చి నెల థీమాటిక్ డ్రయివ్ గా మహిళల్లో చైతన్యం
- అన్ని జోన్లలో కార్యక్రమాల నిర్వహణ
- స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ విశాఖలో మహిళలే కీలకం
- ప్రతి మహిళ నేను చెత్తను వేరుచేస్తాను, ఎరువుగా మారుస్తాను అని ప్రతినబూనాలి
- స్వచ్ఛ సర్వేక్షన్ నిబంధనల మేరకు నిర్వహిద్దాం
- అందరి భాగస్వామ్యంతోనే ఉత్తమ ర్యాంక్ సాధన దిశగా

- మహిళా సాధికారత, భాగస్వామ్యంతోనే నగరానికి మరింత స్వచ్ఛత సాధ్యపడినట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో ప్రపంచ మహిళా దినోత్సవం థీమాటిక్ నెలలో మహిళా సాధికారతతోనే దేశం, నగరం మరింత పరిశుభ్రతకు దోహదం పై అవగాహన కార్యక్రమానికి ఆయన శనివారం ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు నిర్వహించిన చైతన్య కార్యక్రమాలు ఎంతో దోహదపడినట్లు పేర్కొన్నారు. నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు, జివియంసి అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికుల సమిష్టి కృషి చైతన్య స్ఫూర్తికి దోహదపడినట్లు అభిలషించారు. అన్ని జోన్లలో కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛ విశాఖ సాధనకు చర్యలు తీసుకొన్నట్లు వివరించారు. స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ విశాఖ సాధనలో మహిళలే కీలకమని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా ప్రతి మహిళ చైతన్యవంతం కావాలని, చెత్తను వేరు చేస్తాను, ఎరువుగా మారుస్తానని ప్రతిజ్ఞ చేయాలని అభిలషించారు. ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలను తూ.చ. తప్పక పాటించామని, ర్యాంక్ సాధన దిశలో ముందంజలో ఉన్నట్లు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమానికి సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ అధ్యక్షతవహించారు. కార్యక్రమంలో స్వచ్ఛ అంబాసిడర్ డా.షిరీన్ రెహమాన్, స్వచ్ఛ అంబాసిడర్ల అసోసియేషన్ కన్వీనర్ డా.వి.బాలమోహన్‌దాస్, డా.విశ్వేశ్వర రావు తదితరులు ప్రసంగించారు.

తొలుత తడి చెత్త - పొడి చెత్తను ఎలా వేరు చేయాలి అన్న అంశంతో బాటు కంపోస్ట్ తయారీపై ఉషా గజపతి ప్రదర్శించి చైతన్యవంతం చేశారు.

కార్యక్రమంలో వర్ధమాననటుడు అంబటి శ్రీనివాస్, స్వచ్ఛ అంబాసిడర్లు డా.కూటుకుప్పల, జి.జె వల్సరాజ్, డా.జి.సాంబశివరావు, ఉదయ్ షిర్మానీ, వి.ఆర్.కె ప్రసాద్, అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, యుసిడి కోఆర్డినేటర్ రాంబాబు, జివియంసి మహిళా సిబ్బంది యస్ ఎల్ ఎఫ్, యస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.



రిటైర్‌మెంట్ జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలి

- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి

జివియంసి లో విధులు నిర్వర్తించి, రిటైర్‌మెంట్ తీసుకొంటున్న డిప్యూటి ఎలక్ట్రికల్ ఇంజనీరు ఆర్ ఎస్ ఎస్ఎస్ వి సిహెచ్ ఎస్ ఎస్ ఆర్ వర్మ, శానిటరీ సూపర్‌వైజర్ డి చిరంజీవులు, ఆఫీస్ సబార్డినేట్ కె శాంతకుమారి, స్వీపర్ ఓ.పెంటమ్మ లు ఆరోగ్యం, ఆనందమయమైన జీవితం గడపాలని అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి పేర్కొన్నారు. పదవీవిరమణ గావించిన వారికి శనివారం ఆయన సన్మానించారు.

కార్యక్రమంలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ , ఎ.ఓ రమణమ్మ, గుర్తింపు యూనియన్ ప్రతినిధి శాలివాహన, సి-సెక్షన్ సూపరింటెండెంట్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in